



18వ వసంతంలోకి...
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## ఎన్టీఆర్ - కృష్ణా
బుధవారం 9 అక్టోబర్ 2024 | పేజీలు 8


# కంపు కొడుతున్న రాణిగారితోట



- గ్రీల్స్ పెట్టి అగాధంలోకి నెట్టేశారు
- కొత్త సమస్యకు శ్రీకారం చుట్టిన ఇంజనీరింగ్ అధికారులు
- 17, 18 డివిజన్లకు పొంచియున్న పెనుముప్పు
- ఇంజనీరింగ్ అధికారులకు ప్రజలు అల్టిమేటం జారీ
- ప్రత్యేక సంపు ఏర్పాటుతోనే పరిష్కారం
- అధికారుల హడావిడి తప్ప.. వీడని చిక్కుముడి





పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలను

## ఘనంగా నిర్వహించాలి

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్

జిల్లాలో వారోత్సవాలను నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నాం : కలెక్టర్ డా. జి సృజన

వివరాలు 7లో






మూల నక్షత్రం రోజున సరస్వతి మాతకు

## సీఎం పట్టువస్త్రాలు

- మూడు క్యూ లైన్ల ద్వారా అనుమతుల మేరకు అమ్మవారి దర్శనానికి వెసులుబాటు
- అందరికీ సర్వదర్శనమే
- వీఐపి, వీవీఐపీ, అంతరాలయ దర్శనాల బంద్
- సమయానుకూలంగా ట్రాఫిక్ నియంత్రణ
- సామాన్య భక్తులకు ఇబ్బందులు ఉండవు
- దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి



వివరాలు 2లో...

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బందరు నుండి

## భారీ మెజార్టీ ఇస్తాం



- బందరు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం
- పోర్టు, బీపీసీఎల్ లాంటి ప్రాజెక్టులతో ఉపాధి కేంద్రంగా మార్చాం
- జనసేన నేత కోసం సీటు త్యాగం చేసిన ఆలపాటిని గెలిపించాల్సిన బాధ్యత జనసైనికులపైనా ఉంది
- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజా పరిచయ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర

వివరాలు 2లో




"నిగ్గ దీసి అడుగు ఈ సిగ్గులేని జనాన్ని.. అగ్గితోటి కడుగు ఈ సమాజ జీవచ్ఛవాన్ని.. మారదు లోకం మారదు కాలం.. దేవుడు దిగి రాని యెవ్వరు యేమై పోని మారదు లోకం మారదు కాలం" అని ముప్పై సంవత్సరాల క్రితమే సిరివెన్నల సీతారామశాస్త్రి చెప్పకనే చెప్పాడు. వీఎంసీ వారు కోట్ల రూపాయాలను వెచ్చించి ఏన్నో అభివృద్ధి పనులు చేస్తున్న.. సైడు కాల్వలో మురుగునీరుకి బదులు టన్నుల కోద్దీ ప్లాస్టిక్, ఇతరత్రా వ్యర్థాలను స్వయంగా వేస్తూ.. బాధ్యత లేకుండా రాణిగారితోట సమాజం వ్యవహరిస్తుందని పైన కనిపించే దృశ్యాలు చూస్తే మీకు అర్థమవుతుంది. మురుగునీరు పారుదల నిలిచిపోయి భయంకరమైన దుర్వాసన, దోమలు విజృంభించి రోగాల భారిన పడుతున్న వారిలో రవ్వంతైన మార్పు మాత్రం కానరావడం లేదు. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ డోర్ టూ డోర్ చెత్త సేకరణకు ఎంతగానో శ్రమిస్తున్న ఫలితం మాత్రం శూన్యం. ప్రతి రోజూ షీల్ట్ వర్కర్స్ కాల్వలో చేత్త వేయవద్దని విన్నవించుకుంటారు. కానీ బుద్ధి లేని సన్నాసులు మాత్రం చెత్తను తీసుకెళ్లి నేరుగా కాల్వలోనే పారబోస్తారు. ఇదేమని ఎవరైన ప్రశ్నిస్తే అమాయకులైన వర్కర్లపై నీ బాబుగాడి కాలువ అంటూ ఘర్షణకు దిగుతారు. దీంతో వర్కర్లు చేసేది ఏమీ లేక సైలెంట్ ఐపోతారు.

# కంపు కొడుతున్న రాణిగారితోట





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్** : ఒకప్పుడు రాణిగారితోట ఓ అందమైన గులాబీల తోట.. ఏన్నో పూల పరిమళాలు, ఎన్నో పక్షుల రాగాలతో కృష్ణానదీ తీరం మనస్సును కట్టిపడేసిది. నాలభై సంవత్సరాల క్రితం చాలా మంది కుటుంబసమ్మేతంగా వన భోజనాలు కూడా చేసే వారని సమాచారం. కట్ చేస్తే కాలక్రమేణా గులాబీల తోట మాయమై.. కాంక్రీట్ బిల్డింగ్స్ వెలిశాయి. ఇంకాస్త లోపలికి వెళ్లి తారకరామనగర్, భూపేష్ గుప్తానగర్లను చూస్తే ముంబై ధారావినే గుర్తుకు వస్తుంది. ఇక అసలు విషయంలోకి వెళ్తే.. రాణిగారితోట 17, 18వ డివిజన్ల నుంచి ఉత్పన్నమయ్యే టన్నుల కొద్దీ చెత్తంతా కృష్ణానదీలోకి కాలవడానికి వీలు లేకుండా.. నాలుగు రోజుల క్రితం ఇంజనీరింగ్ అధికారులు తారకరామనగర్ మెయిన్ డ్రైయిన్ కు భారీగా ఐరెన్ గ్రీల్స్ ఏర్పాటు చేశారు. ఆ డ్రెయిన్ చిన్నది కావడంతో ఐరెన్ మెస్ ల వద్ద వ్యర్థాలన్నీ భారీగా పెరుకుపోయి నీటి ప్రవాహం యొక్క వేగం తగ్గిపోయింది. ఆ ప్రభావం రెండు డివిజన్లలో చిన్న డ్రైయిన్స్ పై పడింది. దీంతో ఉన్న సమస్యలు చాలవనట్లు వీఎంసీలోని ఇంజనీరింగ్ అధికారులు కొత్త సమస్యకు శ్రీకారం చుట్టారు. అక్కడికి చేరిన వ్యర్థాలను తొలగించడానికి హెల్త్ వర్కర్లు పడుతున్న పాట్లు వర్ణణాతీం అనే చెప్పవచ్చు. ఉదయం మొదలు పెడితే.. సాయంత్రమైన తరగనంతా చెత్త ఆ డ్రైయిన్ లో పేరుకుపోతుందంటే ఎవరు నమ్మలేరు.

సమస్య తీవ్రతరం కావస్తుండటంతో మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ కు స్థానిక కార్పొరేటర్ తంగిరాల రామిరెడ్డి పరిస్థితి అర్థమయ్యేలా ఫోటోలు, వీడియోలను వాట్సాప్ ద్వారా తెలియపరిచారు. కమీషనర్ ఆదేశాల మేరకు హుటాహుటిన ఇంజనీరింగ్ విభాగాధికారి సామ్రాజ్యం, సీఎంహెచ్ఓ పొన్నా రత్నావలీలు ఘటన స్థలికి చేరుకోని వివరాలన్నీ కార్పొరేటర్ ను అడిగి తెలుసుకున్నారు. ఇంజనీరింగ్ అధికారులు తీసుకున్న అనాలోచిత నిర్ణయం, సమన్వయలోపంతో పారిశుధ్య విభాగాన్ని పెద్ద సమస్యలోకే నెట్టారు. వాస్తవాలన్నీ క్షేత్రస్థాయిల పరిశీలించిన ఇంజనీరింగ్ అధికారి సామ్రాజ్యం.. ఆ గ్రీల్స్ మాత్రం తీయడానికి వీల్లేదని తెగేసి చెప్పినట్లు సమాచారం.

**- ప్రజలు ఏమంటున్నారు.**

గడచిన 20వ సంవత్సరాలుగా ఏంతోమంది కలెక్టర్లు, కమీషనర్లు వచ్చి ఈ సమస్యను చూసి వెళ్ళిపోతున్నారే కానీ.. మా బాధలను ఎవరు అర్థం చేసుకోలేకపోతున్నారని వాపోయారు. అధికారులు తలచుకుంటే ఇదేంతా వాళ్లకు చిన్న పనే అంటున్నారు. తారకరామనగర్ నుంచి భూపేష్ గుప్తానగర్ వెళ్లేందుకు చిన్నపాటి ఫుట్ పాత్ బ్రిడ్జిని ఎప్పుడో నిర్మించి, మెయిన్ డ్రెయిన్ కు ఇరువైపుల గోడల నిర్మాణం చేపట్టకుండా వదిలేశారన్నారు. రాత్రి వేళల్లో కనీసం స్ట్రీట్ లైట్స్ కూడా ఉండవని చెప్పారు. మురుగునీటితో నానాటికీ అనేక అవస్థలు పడుతున్నామని రోజువారీ జీవితంలో ఇవన్నీ అలవాటై పోయాయి అని స్థానికులు తెలియజేశారు. అధికారులెవ్వరూ కూడా మా కోసం బాధ్యతగా పని చేయడం లేదని ప్రజలంతా తమ ఆవేదనను తెలియజేశారు.

**- పరిష్కారం మార్గం ఏమిటీ?**

రాణిగారితోట, బాలజీనగర్ ప్రాంతాల నుంచి ఉత్పన్నమయ్య చెత్తను నియంత్రించేందుకు భారీ గ్రీల్ తో పాటుగా, సంపు ఏర్పాటు చేస్తే భవిష్యత్ ఇబ్బందుల నుంచి ప్రజలు బయట పడే అవకాశం ఉంటుందని 17వ డివిజన్ కార్పొరేటర్ తంగిరాల రామిరెడ్డి చెప్పుకొచ్చారు. వాస్తవానికి డ్రైనేజీకి సంబంధించిన పాత లైన్ బాలాజీనగర్ దాటుకోని అండర్ గ్రౌండ్ నుంచి ఎస్టిపీ కి వెళ్లే క్రమంలో.. ఎయిర్ వెనక్కి తన్నడంతో రాణిగారితోటలోని మ్యాన్ హోల్స్ అన్ని పోంగి దుర్వాసన వస్తుంది. దీంతో సమస్య మరింత జఠిలమయ్యి.. కార్పొరేటర్ పనిచేయడం లేదనే విమర్శలను ముట కట్టుకుంటున్నారు. గడచిన ప్రతి కౌన్సిల్ సమావేశాల్లో రాణిగారితోటకు సంపు కావాలని అనేక మార్లు ప్రతిపాదనలు పెట్టినప్పటికి కొందరు వ్యక్తుల స్వార్థ రాజకీయాలతో నా ప్రతిపాదనలు మరుగున పడిపోయాయి అని రామిరెడ్డి చెప్పుకోచ్చారు. రానున్న కౌన్సిల్ సమావేశంలో ఈ అంశంపై బలమైన వాణి వినిపించి ఆమోదం పొందేలా కృషి చేస్తానని రామిరెడ్డి చెప్పుకోచ్చారు. ఇక్కడ పరిస్థితిని కమీషనరే స్వయంగా వచ్చి పరిశీలిస్తే సమస్య తీవ్రత అర్థమవుతుందన్నారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బందరు నుండి భారీ మెజార్టీ ఇస్తాం

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం కృష్ణా, గుంటూరు ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పరిచయకార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నియోజకవర్గ అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇచ్చారు. వారం రోజుల క్రితం నియోజకవర్గ పర్యటనకు వచ్చినపుడు డంపింగ్ యార్డు సమస్య పరిష్కారానికి, బందరు పోర్టు పూర్తికి హామీ ఇచ్చారు. ఆ మేరకు పర్యటనలు కూడా నిర్వహించారు. అదే సమయంలో బీపీసీఎల్ ద్వారా ఉద్యోగాలు కల్పించేందుకు సిద్ధమయ్యారు. ఇంత చేసిన ముఖ్యమంత్రి వారికి ఎమ్మెల్సీ సీటును బహుమతిగా ఇవ్వాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది. నియోజకవర్గంలో దాదాపు 15 వేలకు పైగా గ్రాడ్యుయేట్ ఓటర్లున్నారు. ప్రతి ఓటు కూడా నమోదు చేయించే బాధ్యతను కూటమి నాయకులు, కార్యకర్తలు తీసుకోవాలని విన్నవించారు.

సాధారణ ఎన్నికల్లో ప్రజలు ఓట్లు వేసేందుకు చూపిన చొరవ అభినందనీయం. అంతకు మించిన స్థాయిలో ఇప్పుడు ఓట్లు వేయించాలన్నారు. నవంబర్ 6 వరకు ఓట్ల నమోదుకు అవకాశం ఉందని, డిసెంబరులో మార్పులు చేర్పులకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఏ వారానికి ఆ వారం టార్గెట్ పెట్టుకుని ఓటర్లను నమోదు చేయించాలన్నారు. అదే సమయంలో ఓటర్ నమోదుకు సచివాలయ సిబ్బందిని కూడా వినియోగించుకోవాలన్నారు. ఓటరు నమోదు ప్రక్రియను ఎంత సమర్థవంతంగా నిర్వహించగలమో, మన సత్తా ఏంటో చూపించాలని అన్నారు. ఉద్యోగాల కోసం, ఉన్నత విద్య కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారిని సైతం ఓటర్లుగా నమోదు చేయించాలని, వారితో ఓటు వేయించాలని సూచించారు. నాదెండ్ల మనోహర్ గారి కోసం సీటు త్యాగం చేసిన ఆలపాటి రాజాను గెలిపించుకోవలసిన బాధ్యత జనసైనికులు కూడా తీసుకోవాలన్నారు. తద్వారా సీటు త్యాగం చేసిన ఆలపాటి రాజాను గౌరవించుకుందామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పర్చూరు అశోక్ బాబు, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, వేద వ్యాస్, కొనకళ్ల బొల్లయ్య, దూళిపాళ్ల గోపీ చంద్, మాజీ ఎంపీపీ కాగిత.వెంకటేశ్వరరావు, జనసేన ఇంఛార్జి బండి రామకృష్ణ, రైతు సంఘం అధ్యక్షులు సత్యన్నారాయణ ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మూల నక్షత్రం రోజున సరస్వతి మాతకు సీఎం పట్టువస్త్రాలు



**మూడు క్యూ లైన్ల ద్వారా అనుమతుల మేరకు అమ్మవారి దర్శనానికి వెసులుబాటు**

**అందరికీ సర్వదర్శనమే**

**వీఐపి, వీవీఐపీ, అంతరా లయ దర్శనాల బంద్**

**సమయానుకూలంగా ట్రాఫిక్ నియంత్రణ**

**సామాన్య భక్తులకు ఇబ్బందులు ఉండవు**

**దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**

**ఇంద్రకీలాద్రి, మేజర్ న్యూస్ :** ఇంద్రకీలాద్రిపై జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున మూలా నక్షత్రం తిథి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీ సమేతంగా పట్టు వస్త్రాలు సమర్పించనున్నారని రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చెప్పారు. ఇంద్రకీలాద్రి దిగువున ఉన్న మోడల్ గెస్ట్ హౌస్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో దసరా ఉత్సవాల నిర్వహణ ప్రత్యేక అధికారి రామచంద్రమోహన్, దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ డా. జి.సృజన, నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు, దుర్గగుడి ఈవో కె.ఎస్.రామారావులతో కలిసి మంత్రి మాట్లాడారు. శరన్నవరాత్రి ఉత్సవాలలో అత్యంత కీలకమైన అమ్మవారి జన్మ నక్షత్రమైన మూలా నక్షత్రం పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తుల రద్దీని నియంత్రించడంతో పాటు వారికి సులభతరమైన దర్శనం కల్పించేందుకు సేవలందిస్తున్న వివిధ విభాగాల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నారని మంత్రి పేర్కొన్నారు. ఇప్పటివరకు భక్తులకు అందిస్తున్న త్రాగునీరు, పాలు, మజ్జిగ వంటి ద్రవపదార్థాలను కూడా మొత్తం ఐదు క్యూలైన్లల్లో ఉన్న అవసరమైన ప్రతి భక్తుడికి అందించేలా ఏర్పాట్లు చేశామన్నారు. గౌరవ ముఖ్యమంత్రి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించే సమయంలోనూ మూడు క్యూ లైన్ల ద్వారా అనుమతుల మేరకు అమ్మవారి దర్శనానికి వెసులుబాటు కల్పిస్తామన్నారు.

ఏ ఒక్క భక్తడు కూడా ఇబ్బంది పడకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలను అనుసరించి అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. లక్షల్లో తరలిరానున్న భక్తుల సంఖ్యకు అనుగుణంగా కొండపై సౌకర్యాలను పెంచామన్నారు. సాధారణ సందర్భాల్లో ఉండే దర్శనం టికెట్ల ధరలు బుధవారంనాడు ఉండబోవన్నారు. మూలా నక్షత్రం రోజున అమ్మవారి దర్శనం కోసం వచ్చే ప్రతి భక్తుడు వీఐపి దర్శనం మాదిరిగానే ఎటువంటి రుసుము చెల్లించకుండా సంతృప్తికర దర్శనం పొందేందుకు దేవదాయ శాఖ ఏర్పాట్లు చేసిందన్నారు. బుధవారం తెల్లవారుజామున మూడు గంటల నుంచి దర్శనాలు ప్రారంభమవుతాయన్నారు. మధ్యాహ్నం 2-3 గంటల మధ్య గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీసమేతంగా ఇంద్రకీలాద్రికి చేరుకుని రాష్ట్ర ప్రభుత్వం తరఫున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు. కార్యక్రమానికి రావాలని దేవాదాయ శాఖ తరపున ఇప్పటికే గౌరవ ముఖ్యమంత్రిని ఆహ్వానించామన్నారు. మూలా నక్షత్రం నేపథ్యంలో ఎవరికీ కూడా అంతరాలయ దర్శన ప్రవేశం ఉండదన్నారు. ముఖ్యమంత్రి భద్రతా విభాగ కార్యాలయం సూచించిన కొద్దిమంది ప్రజా ప్రతినిధులకు మాత్రమే అంతరాలయ దర్శనం ఉంటుందన్నారు. దర్శనం అనంతరం వేద పండితులు చంద్రబాబుకు తీర్థ, ప్రసాదాలు వేదాశీర్వచనం అందజేస్తారన్నారు. ఇటీవల నగరంలోని కొన్ని ప్రాంతాల్లో కొండ చరియలు విరిగిపడి సంభవించిన ప్రమాదం తాలుకూ ఫొటో ఎగ్జిబిషన్ ప్రదర్శిస్తామని, సమయాభావాన్ని బట్టి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకిస్తారని చెప్పారు.

నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్‌బాబు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రాక సందర్భంగా నగరంలో కొన్ని ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు తెలిపారు. డైనమిక్ ట్రాఫిక్ కంట్రోల్ సిస్టమ్ ద్వారా సమయానుకూలంగా ఈ ఆంక్షలు ఉంటాయన్నారు. కనకదుర్గా ఫ్లైవోవర్‌పై ఎటువంటి ఆంక్షలు లేవని వివరించారు. కాళేశ్వరరావు మార్కెట్ వద్ద ఉన్న ఫ్లైవోవర్‌పై రాకపోకలు పూర్తిగా నిషేధిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే 4500 మంది పోలీసులు శరన్నవరాత్రి ఉత్సవాలలో విధులు నిర్వహిస్తుండగా మరొక 1100 మంది పోలీసులు 110 హోల్డింగ్ టీంలుగా విధులు నిర్వహిస్తారని తెలిపారు.

# స్త్రీ జననేంద్రియ వ్యాధితో బాధపడుతున్న మహిళకు అంకురాలో అరుదైన చికిత్స



**విజయవాడ మేజర్ న్యూస్ :** మహిళలు, శిశు ఆరోగ్యంలో విశేష సేవలందించే ప్రముఖ ఆరోగ్య సంరక్షణ సంస్థ అంకురా ఫర్ ఉమెన్, చిల్డ్రన్, 29 ఏళ్ల మహిళకు సవాళ్లతో కూడిన స్త్రీ జననేంద్రియ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించి అద్భుతమైన ఘనత సాధించింది. పొత్తికడుపు దూరం నుండి- గట్టి, ఉబ్బిన పొత్తికడుపు. అంకురా హాస్పిటల్‌లోని నైపుణ్యం కలిగిన వైద్యులు రోగికి ఓపెన్ మైయోమెక్టమీని నిర్వహించి, తద్వారా రోగికి అసౌకర్యం నుండి ఉపశమనం కల్పించారు, ఆమె సంతానోత్పత్తిని కాపాడారు. ఆమెను ప్రసూతి, గైనకాలజీ విభాగం డాక్టర్ పూజిత మైనేని, సీనియర్ ప్రసూతి నిపుణుడు, గైనకాలజిస్ట్, లాపరోస్కోపిక్ సర్జన్, ఆమె బృందంచే క్షుణ్ణంగా క్లినికల్ పరీక్ష, అల్ట్రాసౌండ్ నిర్వహించారు. క్షుణ్ణంగా క్లినికల్ ఎగ్జామినేషన్, అల్ట్రాసౌండ్ తర్వాత, పరిశోధనలు ఆమె గర్భాశయంలో పెద్ద ఫైబ్రాయిడ్ల నిర్ధారణకు దారితీశాయి. ఫైబ్రాయిడ్‌లు గర్భాశయంలోని చాలా సాధారణమైన నిరపాయమైన కణితులు అయినప్పటికీ, 10 సెం.మీ కంటే పెద్ద ఫైబ్రాయిడ్‌లను పెద్ద ఫైబ్రాయిడ్‌లు అంటారు, అవి చాలా అరుదు. రోగికి 37x33 సెం.మీ, 7.115 కిలోల బరువున్న భారీ ఫైబ్రాయిడ్‌లు ఉన్నట్లు నిర్ధారణ అయింది. ఆమె అనారోగ్యం తక్షణ శ్రద్ధ, నయం కోరింది. ఫైబ్రాయిడ్‌లను తొలగించడానికి ఓపెన్ మైయోమెక్టమీని ప్లాన్ చేశారు. హిస్టెరెక్టమీలా కాకుండా, మైయోమెక్టమీలో, గర్భాశయాన్ని సంరక్షించేటప్పుడు ఫైబ్రాయిడ్ భాగం మాత్రమే తొలగించబడుతుంది.

ఈ ఛాలెంజింగ్ సర్జరీ గురించి అంకురా హాస్పిటల్‌లోని సీనియర్ ప్రసూతి నిపుణుడు, గైనకాలజిస్ట్, లాపరోస్కోపిక్ సర్జన్ డాక్టర్ పూజిత మైనేని మాట్లాడుతూ, "రోగి కడుపులో నొప్పితో బాధపడుతోంది. తదుపరి పరిశోధనలలో ఆమెకు పెద్ద ఫైబ్రాయిడ్ ఉందని తేలింది, దీనికి తక్షణ సంరక్షణ అవసరం. గర్భాశయ తొలగింపు సాధారణంగా సిఫార్సు చేయబడింది. అయినప్పటికీ, అటువంటి పెద్ద ఫైబ్రాయిడ్‌లు ఉన్న రోగులకు, రోగి యొక్క వయస్సును దృష్టిలో ఉంచుకుని, ఫైబ్రాయిడ్‌లతో కూడిన భాగాన్ని మాత్రమే తీసివేయడానికి మేము ఇష్టపడతాము శస్త్రచికిత్స సమయంలో, తరువాత తీవ్రమైన రక్తస్రావం ప్రమాదం ఉంది, మేము ఇప్పుడు గర్భాశయాన్ని కాపాడుకోగలిగాము, కానీ ఆమె వంటి యువతులకు ఇది ఒక వరం.

ఈ సందర్భంగా విజయవాడలోని అంకురా హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ టి.వి.విజయ్ కుమార్ మాట్లాడుతూ, "అంకురా హాస్పిటల్‌లో, ప్రాణాలను రక్షించడం, మా రోగుల శ్రేయస్సును నిర్ధారించడం మా లక్ష్యం. మాకు శిక్షణ పొందిన అనుభవజ్ఞులైన వైద్యుల బృందం ఉంది. అత్యాధునిక సౌకర్యాలను ఉపయోగించి విజయవాడలోని అంకురా హాస్పిటల్‌లో అత్యంత నైపుణ్యం కలిగిన వైద్యుల బృందం రోగికి మయోమెక్టమీని నిర్వహించింది, ఈ పరిమాణంలోని ఫైబ్రాయిడ్‌ను తొలగించడానికి, ప్రక్కనే ఉన్న నిర్మాణాలకు హాని కలిగించే ప్రమాదాన్ని నావిగేట్ చేస్తూ, ఖచ్చితమైన ప్రణాళిక, నైపుణ్యంతో కూడిన జోక్యం, అంకురా హాస్పిటల్‌లో ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు తెరవండి. అధిక ఋతు రక్తస్రావం, బాధాకరమైన పీరియడ్స్, పీరియడ్స్ మధ్య రక్తస్రావం, పెల్విక్ నొప్పి, నడుము నొప్పి, లేదా పొత్తికడుపు దూరం వంటి అసాధారణ లక్షణాలు ఉన్న స్త్రీలకు ఫైబ్రాయిడ్లు ఉండవచ్చు, శ్రద్ధ అవసరం అని అంకురా హాస్పిటల్ సలహా ఇస్తుంది.

ఇవి కాకుండా, మహిళలు ఏవైనా ఇతర అసాధారణ లక్షణాలను గమనించినట్లయితే వీలైనంత త్వరగా గైనకాలజిస్ట్‌ను సంప్రదించాలి. ప్రారంభ రోగ నిర్ధారణ, చికిత్స సమర్థవంతమైన నివారణను నిర్ధారిస్తుంది, సమస్యలను నివారిస్తుంది.

# పామర్రు ఎమ్మెల్యే, టీడీపీ నాయకులపై కేసుల కొట్టివేత



**పామర్రు అక్టోబర్ 8 మేజర్ న్యూస్ :** పామర్రు శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా తోపాటు మరికొంత తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలపై బనాయించిన కేసులను మంగళవారం కొట్టివేస్తూ గుడివాడ అడిషనల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ తీర్పునిచ్చారు. తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు 2022వ సంవత్సరంలో పేదలకు న్యాయం చేయాలంటూ పామర్రులో ధర్నా నిర్వహించారు. దీనిపై అప్పటి ప్రభుత్వ ఒత్తిడి మేరకు దాదాపు పది మంది పై పామర్రు పోలీసులు కేసు నమోదు చేశారు. అప్పనుండి విచారణ సాగుతున్న ఈ కేసులు లో రెండు కేసులను మంగళవారం కొట్టివేస్తూ మెజిస్ట్రేట్ పీ. గాయత్రి తీర్పునిచ్చారు. నిందితుల తరఫున న్యాయవాది కొల్లిపల్లి రవి ఈ కేసులో వాదించారు. ఈ సందర్భంగా ప్రస్తుత శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల రక్షణ కోసం పోరాడుతుంటే గత వైకాపా ప్రభుత్వం తమపై అక్రమంగా కేసు బనాయించిందని, న్యాయస్థానంలో తమకు న్యాయం జరిగి న్యాయం గెలిచిందని పేర్కొన్నారు. ప్రజలు కూడా తమ కోసం పోరాడిన నాయకులు కేసులలో ఇరుక్కుని కోర్టు చుట్టూ తిరుగుతున్నారని నమ్మకంతో తనను స్థానిక ప్రజాప్రతినిధిగా ఎన్నుకున్నారని అన్నారు. ఈ కేసులో ఎమ్మెల్యే కుమార్ రాజా తో పాటు ఆ పార్టీ నాయకులు గొట్టిపాటి లక్ష్మీ దాసు, నన్నపనేని వీరేంద్ర, కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, మోటూరు వెంకటసుబ్బయ్య, దాలిపర్తి ప్రసాద్, మండపాక శంకర్ బాబు, జున్ను మురళి, కేదారశిపల్లి శ్రీనివాసరావు, చాట్ల రమేష్ తదితరులు ఉన్నారు. కాక 10 రోజుల క్రితం కూడా ఒక కేసును కొట్టివేస్తూ మెజిస్ట్రేట్ తీర్పునిచ్చారని న్యాయవాది కొల్లిపల్లి రవి తెలిపారు.

# కె.వి.కె. ప్రధాన శాస్త్రవేత డా. శ్రీలత సేవలు అభినందనీయం



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో.. ఆర్డినేటర్ డా. పి. శ్రీలత సేవలు అభినందనీయమని పలువురు రైతులు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన ఘంటశాల కృసి విజ్ఞాన కేంద్రంలో గత 12 సం?లుగా ప్రధాన శాస్త్రవేత్తగా పనిచేసి బదిలీ పై గుంటూరు వెళ్తున్న సందర్భమున రైతులు, సహసిబ్బంది ఆమెక పుష్ప గుచ్చం అందించి దుశ్శాలువాలుతో ఘనసత్కారం చేశారు. అనంతరం పలువురు రైతులు మాట్లాడుతూ ఆమె పనిచేసిన ఈ 12 సం?లలో రైతులకు వ్యవసాయంలో అనేక సలహాలు సూచనలు అందించి అధిక దిగుబడులు సాధించటానికి రైతులకు నిరంతరం అందుబాటులో ఉండేవారన్నారు. ఈ కె.వి.కె.లో చేపల పెంపకం, నాటుకోళ్ళు పెంపకం, సీడ్ అమ్మటంలో గతంలో ఎన్నడూ లేని విధంగా కె.వి.కె.ను వినూత్నంగా అభివృద్ధి చేసారనటంలో ఏమాత్రం అతిశయోక్తి లేదని రైతులు పేర్కొన్నారు. ప్రతి రైతు వ్యవసాయంలో మెలుకువలు నేర్చుకుని తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించాలనేది ఆమె ధ్యేయమనీ, రైతు క్షేమమే, అందరి క్షేమమనీ ఆరాటపడేవారన్నారు. అలాగే తుఫానులు, అధిక వర్షాలకు పొలాల్లో నీరు చేరినప్పుడు పంటలు పాడైపోకుండా రైతులు తీసుకోవల్సిన జాగ్రత్తలు ఎప్పటికప్పుడు రైతులకు అందించటంలో ఆమెది అందెవేసిన చేయి అన్నారు. ఆమె బదిలీపై వెళ్ళటం ఈ కె.వి.కె. తీరనీ లోటనీ రైతులు పేర్కొన్నారు. ఉద్యోగంలో బదిలీలు సర్వసాధారణమనీ, ఆమె మరిన్ని పదవులు అలంకరించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలనీ రైతులు ఆకాంక్షించారు. అనంతరం కె.వి.కె. ప్రోగ్రాం కో.. ఆర్డినేటర్ డా. పి. శ్రీలత మాట్లాడుతూ ఈ కె.వి.కె. వ్యవసాయంలో మార్పులు, గతంలో కంటే సీడ్ అమ్మడం, నాటుకోళ్ళు, ఫిషరీస్, తేనే టీగల పెంపకం పై శిక్షణలు, కుటీర పరిశ్రమలు ద్వారా వ్యాపారాలను ఎలా చేసుకోవాలో అలాగే తద్వారా లాభాలను గడించాలో అనేక శిక్షణ కార్యక్రమాలు చేశాము ఇక్కడ శాస్త్రవేత్తలు కూడా ఎంతో శ్రమించారన్నారు. ఇది నా ఒక్కరి కష్టం కాదనీ, సిబ్బంది సహకారంతోనే నేను చేయగలిగానన్నారు. ఇన్ని సం?లు పనిచేసినా నన్ను ఆదరించిలోకు ప్రతి రైతుకు పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు. శాస్త్రవేత్తలు డా. మంజువాణి, డా. కృష్ణవేణి, డా. వెంకటలక్ష్మి, డా. యస్వంత్, డా. నవీన్, డా.రేవతి తదితరులు పాల్గొన్నారు.

## 48 ఎంపీ సోనీ ఏఐ కెమెరాతో టెక్నో పాప్ 9




**విజయవాడ మేజర్ న్యూస్ :** సరికొత్త కూల్, కలర్‌ఫుల్ పాప్ 9 5జిని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు టెక్నో వెల్లడించింది. జెన్ ఆల్ఫా, కళాశాల విద్యార్థులు, ట్రెండ్‌సెట్టర్ల కోసం రూపొందించబడిన ఈ స్మార్ట్‌ఫోన్ ప్రతి ఒక్కరికీ 5జిని అందుబాటులో ఉంచుతుంది. మిడ్‌నైట్ షాడో, అజూర్ స్కై, అరోరా క్లౌడ్ వంటి కళ్లు చెదిరే రంగుల్లో ఈ ఫోన్ అందుబాటులో ఉంది. ఈ విభాగంలో మొదటిసారిగా 48 మెగా పిక్సెల్ సోనీ ఏఐ కెమెరా, విభాగంలో మొదటి 5జిని ఎన్.ఎఫ్.సి.తో పాటు నాలుగు సంవత్సరాలకు పైగా లాగ్ ఫ్రీ అనుభవాన్ని కలిగి ఉన్న పాప్ 95జి కేవలం రూ. 8,499 ప్రారంభ ధర నుండి లభ్యమవుతుంది.

## సాల్వ్ ఫర్ టుమారో విజేతలను ప్రకటించిన సామ్‌సంగ్ ఇండియా




**విజయవాడ మేజర్ న్యూస్ :** సామ్‌సంగ్ తమ ప్రతిష్టాత్మక జాతీయ విద్య, ఆవిష్కరణల పోటీ అయిన 'సాల్వ్ ఫర్ టుమారో 2024' గెలుపొందిన జట్లను ప్రకటించింది. పలు విభాగాల్లో ఎకో టెక్ ఇన్నోవేటర్, మెటల్ బృందాలను విజేతలుగా సామ్‌సంగ్ ఇండియా ప్రకటించింది. అస్సాంలోని గోలాఘాట్‌కు చెందిన ఎకోటెక్ ఇన్నోవేటర్ స్కూల్ ట్రాక్‌లో కమ్యూనిటీ ఛాంపియన్‌గా నిలవగా, కర్ణాటకలోని ఉడిపికి చెందిన 'మెటల్' యూత్ ట్రాక్‌లో ఎన్విరాన్‌మెంట్ ఛాంపియన్‌గా ప్రకటించబడింది. స్కూల్ ట్రాక్‌లో కమ్యూనిటీ ఛాంపియన్ అయిన ఎకో టెక్ ఇన్నోవేటర్ రూ. 25 లక్షలు, యూత్ ట్రాక్‌లో ఎన్విరాన్‌మెంట్ ఛాంపియన్ అయిన మెటల్ రూ. 50 లక్షలు అందుకుంది. యూత్, స్కూల్ ట్రాక్‌లు రెండింటి నుండి రెండు జట్లు రూ. 1 లక్ష నగదు బహుమతితో గుడ్‌విల్ అవార్డును గెలుచుకున్నాయి. ఈ రెండు ట్రాక్‌ల నుండి మరో రెండు జట్లు రూ. 50,000తో సోషల్ మీడియా ఛాంపియన్ అవార్డును అందుకున్నాయి.

## భక్తి శ్రద్ధలతో నవదుర్గ పూజలు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** నగరంలో దేవి శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా ఆరవ రోజైన మంగళవారం ఆలయాలు భక్తులతో కిక్కిరిసాయి. స్థానిక అజాద్ రోడ్ లోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో శ్రీ పార్వతీ దేవి, శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవార్లకు సహస్రనామ కుంకుమార్చనలు, నగరేశ్వర స్వామికి ఏకాదశ రుద్రాభిషేకాలు నిర్వహించారు. ఉదయం నిర్వహించిన నవదుర్గ పూజా కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం ఆర్యవైశ్య సంఘం మహిళా విభాగం సభ్యులు శ్రీ లలితా సహస్రనామ పారాయణ గావించారు. గరిమెళ్ళ నాగమణి ఆధ్వర్యంలో వాసుదేవ కోలాట భజన మండలి సభ్యుల కోలాట ప్రదర్శన ఆకట్టుకుంది. రాత్రి పంచ వాయిద్యాలతో నక్షత్ర హారతి, మంత్రపుష్పాలతో కార్యక్రమాలు ముగిశాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యము కలుగకుండా పాలకవర్గం అన్ని ఏర్పాట్లు చేసింది.

## పేద విద్యార్థినికి ఆర్థికసాయం



**చల్లపల్లి, మేజర్ న్యూస్ అక్టోబరు 8 :** గ్రూప్-2 ప్రిలిమ్స్ పరీక్షల్లో అర్హత సాధించి పామర్రు ప్రగతి కళాశాలలో మెయిన్స్ కోచింగ్ పొందుతున్న పేద విద్యార్థిని, అవనిగడ్డ నియోజకవర్గ టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దిరిశం వెంకట్రావ్ కుమార్తె తేజశ్రీకి దాతలు తమవంతు సహకారం అందించారు. బోలెం భాస్కరరావు ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్లు బోలెం రామారావు.. నాగమణి దంపతులు రూ. 10వేలు అందించగా, రావెళ్ల కృష్ణ ఫౌండేషన్ చైర్మన్ రావెళ్ల ఉదయ్కుమార్ మరో రూ. 10వేలను రామారావు దంపతుల ద్వారా విద్యార్థిని దిరిశం తేజశ్రీకి అందచేశారు.

# మహాలక్ష్మి అవతారంలో కనకదుర్గమ్మ



**అమ్మవారి సన్నిధిలో ప్రతిరోజు కుంకుమ పూజలు**

**లక్ష రూపాయల నగదు తో అలంకరణ**

**ప్రతిరోజు దేవస్థానంలో అన్న సమారాధన**







**ప్రతి రోజు దేవస్థానంలో కుంకుమ పూజలు.**

**కోడూరు, మేజర్ న్యూస్ :** కోడూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతు న్నాయి. ప్రతి సంవత్సరం కూడా శరన్నవరాత్ర ఉత్సవాల ను ఆలయ కమిటీ సభ్యులు నిర్వహిస్తూ వస్తున్నారు. శరన్నవరాత్రుల ఆరవ రోజున కనకదుర్గమ్మ అమ్మవారు మహాలక్ష్మి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. దాదా పు లక్ష రూపాయలు నగదుతో అమ్మవారికి అలంకరణ చేశారు. అమ్మవారి దర్శనానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి దీవించమ్మ కనకదుర్గమ్మ అంటూ వేడుకుంటున్నారు. దేవస్థానం వద్ద ప్రతిరోజు అన్న సమారాధన కార్యక్రమాన్ని భక్తుల సహకారంతో కమిటీ సభ్యులు నిర్వహిస్తున్నారు. దేవి శరన్నవరాత్రుల సందర్భంగా కనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం కుంకుమ పూజ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఆలయ అర్చకులు సుధాకర్ పర్యవేక్షణలో నిర్వహిస్తున్న పూజా కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. మంగళవారం నాడు జరిగిన కుంకుమ పూజలో కోడూరు గ్రామానికి చెందిన కొండవీటి సురేష్ -సునీత దంపతులు పాల్గొన్నారు. ప్రతి ఏడాది కూడా కనకదుర్గమ్మ దేవస్థానంలో విశేషమైన పూజలు నిర్వహిస్తూ శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆలయ కమిటీ సభ్యులు కోట రాంబాబు, బడే ఉమా, బడే రామ్మోహన్ రావు భక్తులకు ఏర్పాటులు పర్యవేక్షిస్తున్నారు. కొండవీటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను భారీ మెజారిటీతో గెలిపిస్తాం



**పెడన మేజర్ న్యూస్:** కృష్ణ గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ నియోజకవర్గ శాసనమండలి కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను గెలిపించుకుంటామని టిడిపి జనసేన బిజెపి నాయకులు ప్రతిన బూనారు. ఈ మేరకు ఆలపాటి రాజేంద్రప్రసాద్ మంగళవారం నాడు పట్నంలోని టిడిపి కూటమి నాయకులు కార్యకర్తలతో సమావేశం అయ్యారు. ఈ సమావేశం నియోజకవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా టిడిపి అధ్యక్షుడు ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ తెనాలిలో టిడిపి టికెట్ ను త్యాగం చేసిన రాజేంద్రప్రసాద్ ను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే బూరగడ్డ వేదవ్యాసు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మూడు ఎమ్మెల్సీ స్థానాలను గెలిపించుకొని జగన్మోహన్ రెడ్డికి బుద్ధి చెప్పారని ఈసారి రాజేంద్రప్రసాద్ ను గెలిపించాలన్నారు.

ఓటర్ల నమోదు కు సచివాలయ ఉద్యోగులకు ఉపయోగించుకోవాలని కోరారు. 2021 అక్టోబర్ నాటికి గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన వారు ఓటర్లుగా అర్హులని తెలిపారు. శాసనమండలి సభ్యుడు పరుచూరి అశోక్ బాబు మాట్లాడుతూ ప్రస్తుతం కౌన్సిల్లో కూటమికి మెజారిటీ అవసరం ఎంతైనా ఉందన్నారు. మరో రెండు రోజుల్లో కూటమి అభ్యర్థిగా ఆలపాటిని అధికారికంగా ప్రకటించనున్నారు అని చెప్పారు. గతంలో ఎమ్మెల్సీ వోటర్ లిస్ట్ ఇప్పుడు పనికిరాదని కొత్తగా అర్హులైన ప్రతి ఒక్కరూ రిజిస్టర్ చేసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ పెడన నియోజకవర్గం నుంచి ఆలపాటికి భారీ మెజార్టీ వచ్చే విధంగా తాము చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇందుకోసం ఓటర్ల నమోదు ప్రక్రియను వేగం చేస్తామన్నారు. అభ్యర్థి ఆలపాటి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో గాంధారి పుత్రులను ఓడించామని అదే ఉత్సాహంతో ఇప్పుడు శాసనమండలికి తనను గెలిపించాలని కోరారు. కౌన్సిల్లో గతంలో పెద్ద మనుషులు ఉండే వారని ఇప్పుడు రౌడీలు హంతకులు ఉంటున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వానికి ఈ ఎన్నిక యూనిట్ టెస్ట్ లాంటిదని చెప్పారు. జనవరి చివరిలో ఎన్నికలు ఉండొచ్చు అన్నారు. ఈ సమావేశంలో కూటమి నాయకులు బిజెపి సమన్వయకర్త పుప్పాల రామాంజనేయులు, జనసేన సమన్వయకర్త పంచకర్ల సురేష్ బాబు, అబ్దుల్ ఖయ్యూమ్ (హన్ను ),యక్కల శ్యామలయ్య, కాసగాని శ్రీనివాసరావు, కట్ట సతీష్, కూనపరెడ్డి వీరబాబు, వరుదు రామకృష్ణ, కూనపరెడ్డి రంగయ్య నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ధనలక్ష్మి దేవిగా అమ్మ దర్శనం



**కోడూరు, మేజర్ న్యూస్ :** మండలం లింగారెడ్డిపాలెంలోని వేంచేసి ఉన్న శ్రీ గోకర్ణేశ్వర స్వామి వారి దేవస్థానంలో మంగళవారం శ్రీ బాలా త్రిపుర సుందరి అమ్మవారు శ్రీ ధనలక్ష్మి దేవి అమ్మవారి రూపంలో అమ్మవారు దర్శనం ఇచ్చారు. భక్తులందరూ పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు సేకరించి అమ్మవారి కృపకు పాత్రులయ్యారని ఆలయ ఈఓ సిహెచ్.సుధాకర్ రావు తెలిపారు.

# నిరుద్యోగులకు ఎంతో ఉపయోగకరం ఈ జాబ్ మేళాలు








**పామర్రు అక్టోబర్ 8 మేజర్ న్యూస్ :** ఉన్నత చదువులు చదువుకుని ఉద్యోగాలు లేక ఉద్యోగ అవకాశాల కోసం ఎదురుచూస్తున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జాబ్ మేళా ఎంతో ఉపయోగకరమైందని పామర్రు శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. పామర్రు మండల పరిధిలోని కురుమద్దాలిలోని గ్రామీణ నైపుణ్య శిక్షణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాబ్ మేళా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కల్పన సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ జాబ్ మేళాలో వివిధ కంపెనీలు పాల్గొని తమ తమ సంస్థలలో విధి నిర్వహణకు అర్హులైన పలువురుని ఎంపిక చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో వివిధ కంపెనీలు ఈ జాబ్ మేళా లో పాల్గొని నిరుద్యోగులకు ఉద్యోగాల అవకాశం కల్పించడం ఎంతో హర్షిణీయమని ఎమ్మెల్యే కుమార్ రాజా పేర్కొన్నారు. ప్రస్తుత జాబ్ మేళాలో ఉద్యోగం రానివారు నిరాశకు గురి కావద్దని, ప్రతినెల జాబ్ మేళా నిర్వహిస్తామని, రానున్న కాలంలో మరిన్ని కంపెనీలు ఇందులో పాల్గొనేలా చూస్తామన్నారు. తమ కూటమి ప్రభుత్వం నిరుద్యోగుల కోసం చేస్తున్న యజ్ఞమే ఈ జాబ్ మేళా కార్యక్రమం అని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే ఈ నియోజకవర్గంలో రెండో విడత జాబ్ మేళా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు అని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ అందించి, అనంతరం జాబ్ మేళాలు నిర్వహించడం ద్వారా ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నామన్నారు. ప్రస్తుతం లభించిన ఉద్యోగమే తమ జీవితాశయంగా కాకుండా తమ మరింత శిక్షణ పొందటం ద్వారా ఉన్నత ఉద్యోగాలలోనికి వెళ్లేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ జాబ్ మేళాలో టెక్నోటాస్క్ బిజినెస్ సొల్యూషన్స్ ప్రైవేటు లిమిటెడ్, సంధ్య ఆక్వా ఎక్స్ పోర్ట్స్ ప్రైవేటు లిమిటెడ్, డి మార్ట్, ఇన్నోవ్ సోర్స్ ప్రైవేటు లిమిటెడ్, నవతా రోడ్ ట్రాన్స్పోర్ట్ వంటి 5 ప్రముఖ కంపెనీల ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించారు మొత్తంగా178 మంది ఇంటర్వ్యూలకు హాజరు కాగా, వారిలో 58 మంది అభ్యర్థులు ఎంపిక కాగ 45 మంది షార్ట్ లిస్ట్ అయినట్టు నిర్వాహకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకుడు కొసరాజు వెంకటేశ్వర రావు, జిల్లా ఉపాధి కల్పన అధికారి డి.విక్టర్ బాబు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డాక్టర్ పి. నరేష్ కుమార్ పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎపిఎస్ఎస్ డిసి సంస్థ సిబ్బంది టి. గుణ రంజన్, వై. చంద్ర శేఖర్ పాల్గొన్నారు.

# ఆత్మీయులను కోల్పోవడం బాధాకరం





**పామర్రు అక్టోబర్ 8 మేజర్ న్యూస్ :** ఆత్మీయులను కోల్పోవడం చాలా బాధాకరమని పామర్రు మాజీ ఎమ్మెల్యే డివైదాసు అన్నారు. నియోజకవర్గ పరిధిలో ఇటీవల అనారోగ్యం, అకాల మరణాలకు గురైన వారి కుటుంబాలను మంగళవారం మాజీ ఎమ్మెల్యే డివై దాసు పరామర్శించి ఓదార్చారు. పమిడిముక్కల మండలం మంటాడ గ్రామానికి చెందిన పుట్టి శివశంకర్ ఇటీవల అకాల మరణానికి గురయ్యారు. శివశంకర్ అకాల మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన దాస్ ఆయన తల్లిదండ్రులను, భార్యాపిల్లలను పరామర్శించారు. పామర్రు మండలం కనుమూరు కు చెందిన కొండవీటి బాబూరావు అనారోగ్యంతో మృతిచెందగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆయన బాబూరావు మరణం పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఇదే మండలం కూర్మాపురంకు చెందిన సూదులగుంట రాంబాబు అకాల మరణం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులందరికీ సానుభూతి తెలిపారు. చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే పామర్రు లో నివాసం ఉంటున్న ఉండ్రపూడి కి చెందిన ఆంజనేయస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ దాసు గంగాధరరావు మరణం పట్ల విచారం వ్యక్తం చేసిన ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. పామర్రు పట్టణానికి చెందిన ఇరిగేషన్ ఉద్యోగి కనిగంటి ఈశ్వరరావు అనారోగ్యంతో మృత్యువాతకు గురికాగా మంగళవారం ఆ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. పమిడిముక్కల మండలం మామిళ్ళపల్లి మాజీ సర్పంచ్ ఆముదాలపల్లి వెంకటేశ్వరరావు అకాల మరణం పట్ల సంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయా కుటుంబ సభ్యులతో దాసుగారు మాట్లాడుతూ చనిపోయిన వారంతా తనకెంతో ఆత్మీయులని ఆయా వ్యక్తుల మరణాలు తనను ఎంతగానో కలచివేశాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పామర్రు మండలం అధ్యక్షులు చింతలపాటి సుబ్బారావు, జువ్వనపూడి మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పండుగ- పంచాయతీ వారోత్సవాలు" కార్యక్రమం





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో ఈనెల 14 నుండి 20 వరకు గ్రామాల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులకు సూచించారు. "పల్లె పండగ-పంచాయతీ వారోత్సవాలు" కార్యక్రమం నిర్వహణపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అమరావతి సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్లో అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఉపాధి హామీ పథకం కింద జిల్లాలో 168 కోట్లతో 2331 పనులు మంజూరు చేసినట్లు, మంజూరైన పనులన్నీ పల్లె పండుగ-పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా ఈనెల 14వ తేదీ నుండి గ్రామాల్లో శంకుస్థాపనలు చేయడానికి షెడ్యూల్ రూపొందించడం జరుగుతుందన్నారు. చేపట్టిన పనులన్నీ వచ్చే సంక్రాంతి నాటికి పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయడం జరుగుతుందని వీడియో కాన్ఫరెన్స్లో కలెక్టర్ ఉప ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమం జిల్లాలో విజయవంతం చేయడానికి ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు చేయాలని, షెడ్యూల్ రూపొందించాలని ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్లో జెడ్పి సీఈవో కె.కన్నమ నాయుడు,డ్వామా పిడి ఎన్.వి శివప్రసాద్, పంచాయతీరాజ్ ఎస్ ఇ రమణారావు, డిపిఓ జె అరుణ, హౌసింగ్ పీడీ ఎస్. వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలు, సోషల్ మీడియా దుర్వినియోగంపై వర్కుషాప్



**గన్నవరం (ఉంగుటూరు), సెప్టెంబర్ 8, మేజర్ న్యూస్ :** నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో ఉంగుటూరు మండలం అత్కురు గ్రామం లోని ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలో ఆశా, ఆరోగ్య కార్యకర్తలకు మత్తు పదార్థాలు, సోషల్ మీడియా దుర్వినియోగం పై వర్కుషాప్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమములో నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ గోళ్ళమూడి శేఖర్ బాబు మాట్లాడుతూ సామజిక బాధ్యతతో మాదకద్రవ్యాల వినియోగాన్ని నివారించాలని, అన్నారు, మాదక ద్రవ్యాలు జీవితాన్ని నాశనం చేస్తాయని, అంతేకాక మనం నిత్యజీవితంలో చాలా మంది విద్యార్థులు, యువత మాదక ద్రవ్యాలకు బానిసలై పోతున్నారు అని, సరి అయిన అవగాహనతో మాదకద్రవ్యాలను కట్టడి చేయవచ్చు అని, మత్తు పదార్ధాల వలన విద్యార్థుల జీవితాన్ని నిలువెల్లా నాశనం చేస్తోంది అని, సరదాగా అలవాటు చేసుకొని చివరకు మత్తు పదార్థాలు లేకుండా ఉండలేని పరిస్థితికి వస్తున్నారు అని, మత్తు మైకంలో చదువుకు దూరమవుతూ విలువైన శక్తిని నిర్వీర్యం చేసుకుంటున్నారు అని, ఎవరైనా మాదక ద్రవ్యాల కు బానిసలైన వారిని ముందుగా గుర్తించి, సరి అయిన అవగాహనా, కౌన్సిలింగ్, డి అడిక్షన్ సెంటర్లకు పంపించాలని ప్రతి ఒక్కరు తమ వంతు సామజిక భాద్యతగా తీసుకుంటే మాదకద్రవ్యాల వినియోగాన్ని నివారించవచ్చు అని అన్నారు. సోషల్ మీడియా దుర్వినియోగం జరుగుతుందని, సోషల్ నెట్‌వర్కింగ్ సైట్‌లకు బానిసలుగా మారిన యువత ఎక్కువ శాతం ఉన్నారు అని, సోషల్ నెట్‌వర్కింగ్ సైట్ ఉపయోగించాలనే అతి నియంత్రిత కోరికతో ఎక్కువ సమయం కేటాయించడం ద్వారా ఇతర ముఖ్యమైన జీవిత ప్రాంతాలను దెబ్బతీస్తుంది అని, భావోద్వేగ స్థితులలో ప్రతికూలమైన మార్పుకు దారి తీస్తుందని, మెదడుపై తీవ్ర ప్రభావం వల్ల శారీరకంగానూ, మానసికంగానూ ప్రభావం చూపిస్తుంది వాటికీ చికిత్స సహాయం అవసరం అవుతుంది అని, ఈ రకమైన సమస్యలకు సైకియాట్రిస్ట్, సైకాలజిస్టు ల అనుభవం కలిగిన నిపుణులచే నీతోడు మానసిక వికాసకేంద్రాన్ని ఉచితంగా నిర్వహిస్తున్నాము అని, ఈ రకమైన సమస్యలకు 9490492020 కి ఉచితంగా సంప్రదించవచ్చు అని, తెలియజేసారు. అనంతరం ఆత్కూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ టి జితేంద్ర కుమార్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు మెదడుపై తీవ్ర ప్రభావం వల్ల శారీరకంగానూ, మానసికంగానూ ప్రభావం చూపిస్తుంది అని సోషల్ మీడియా, మాదకద్రవ్య వ్యసనాన్ని అధిగమించడానికి డాక్టర్లు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, సహాయక బృందాలు లేదా వ్యవస్థీకృత చికిత్స సహాయం అవసరం అవుతుంది అని, మత్తు పదార్థాలు, సోషల్ మీడియా దుర్వినియోగం పై ఆశా ఆరోగ్యకార్యకర్తలకు నవజీవన్ బాల భవన్ వారు అవగాహనా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినయించదగ్గ విషయం అని, వారి సేవలను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమములో అత్కురు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సాంబశివరావు, గ్రామ సచివాలయ మహిళా కార్యదర్శి శిరీష, నీతోడు మానసిక వికాస కేంద్రం జోనల్ కోఆర్డినేటర్స్ విజయ రాణి, ఆశా ఆరోగ్యకార్యకర్తలు పాల్గొన్నారు.

## మహా లక్ష్మీ దేవిగా భక్తులకు కనక దుర్గమ్మ దర్శనం



**బంటుమిల్లి మేజర్ న్యూస్:** బంటుమిల్లి శ్రీ కనక దుర్గ దేవాలయంలో ఈరోజు శరన్నవరాత్రి ఉత్సవాల్లో ఆరవ రోజున మంగళవారం మహాలక్ష్మీ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చింది. హైదరాబాదుకు చెందిన శ్రీ వేముల కొండ వెంకట నాగార్జున, శ్రీమతి సుగుమ దంపతులు, శ్రీ గండేపల్లి రాజేందర్ శ్రీమతి గాయత్రీ దేవి దంపతులు నేటి ఉభయ దాతలు. అమ్మవారికి వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోలాసురుడు అనే రాక్షసుని సంహారానికి ఆదిశక్తి మహాలక్ష్మిగా అవతరించినది. అష్టలక్ష్మీ అనుగ్రహం లేకపోతే మనం విజయం సాధించలేము. మానవునికి తనలో వుండే అన్ని మంచి గుణాలు లక్ష్మీ స్వరూపమే ! మనకు వున్న ఆస్తిని లక్ష్మీ స్వరూపముగా భావిస్తారు. ఆదిలక్ష్మి, ధాన్య లక్ష్మి, ధైర్య లక్ష్మి,గజ లక్ష్మి, సంతాన లక్ష్మి, విజయ లక్ష్మి, విద్యా లక్ష్మి, ధన లక్ష్మీ, ఇవే కాక స్వరాజ్య లక్ష్మి, సౌభాగ్య అని కూడా కొన్ని సందర్భాలలో లక్ష్మీ దేవితో పోలుస్తారు. పై వాటిలో ఏ లక్ష్మీ లేకపోయినా మనుగడ పురోగతిని సాధించలేరు. అందువల్ల అష్టలక్ష్ములు అనుగ్రహం ఎల్లవేళలా మనకు వుండాలని స్త్రీ పురుష తేడా లేకుండా అందరూ పూజిస్తే మంచి ఫలితాలు వస్తాయని భావిస్తున్నారు.

## భక్తి శ్రద్ధలతో నవదుర్గ పూజలు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** నగరంలో దేవి శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా ఆరవ రోజైన మంగళవారం ఆలయాలు భక్తులతో కిక్కిరిసాయి. స్థానిక అజాద్ రోడ్ లోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో శ్రీ పార్వతీదేవి, శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవార్లకు సహస్రనామ కుంకుమార్చనలు, నగరేశ్వర స్వామికి ఏకాదశ రుద్రాభిషేకాలు నిర్వహించారు. ఉదయం నిర్వహించిన నవదుర్గ పూజా కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం ఆర్యవైశ్య సంఘం మహిళా విభాగం సభ్యులు శ్రీ లలితా సహస్రనామ పారాయణ గావించారు. గరిమెళ్ళ నాగమణి ఆధ్వర్యంలో వాసుదేవ కోలాట భజన మండలి సభ్యుల కోలాట ప్రదర్శన ఆకట్టుకుంది. రాత్రి పంచ వాయిద్యాలతో నక్షత్ర హారతి, మంత్రపుష్పాలతో కార్యక్రమాలు ముగిశాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యము కలుగకుండా పాలకవర్గం అన్ని ఏర్పాట్లు చేసింది.

## ఘనంగా సిలువ ప్రతిష్ట వార్షికోత్సవం



**రెడ్డిగూడెం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జగ్గవరపుగుట్ట, రూపాంతరపుకొండ పై రెడ్డిగూడెం సి యస్ ఐ క్రైస్ట్ చర్చి ఆధ్వర్యంలో సిలువ ప్రతిష్ట వార్షికోత్సవం 23 వ వార్షికోత్సవ ఆరాధన వేడుకలు ఘనంగా జరిగాయి. రెవ జి విశ్వనాథ్ ఆధ్వర్యంలో క్రైస్తవ భక్తులు ప్రత్యేక ఆరాధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విస్సన్నపేట డీనరీ చైర్మన్ కె బాబురావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ విశ్వనాథపల్లి ఇమ్మానుయేలు, పెద్దలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహాలక్ష్మి దేవిగా శ్రీ లలితా త్రిపుర సుందరిదేవి దర్శనం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** బందరుకోట శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో వేంచేసియున్న శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి ఉపాలయంలో దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. 6వ రోజైన మంగళవారం అమ్మవారు మహాలక్ష్మి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. మంత్రి కొల్లు రవీంద్ర అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం శ్రీ మహాలక్ష్మి సహిత హోమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

# గంజాయి ముఠా అరెస్ట్.. 8 కిలోల గంజాయి స్వాధీనం




**పామర్రు అక్టోబర్ 8 మేజర్ న్యూస్ :** పామర్రు నియోజకవర్గ పరిధిలోని పెదపారుపూడి మండలంలో గంజాయి పంచుకుంటూ 15 మంది వ్యక్తులు పోలీసులకు పట్టుబడ్డారు. పెదపారుపూడి పోలీస్స్టేషన్లో జిల్లా ఎస్పీ రాజేంద్రనాథ్ మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. పెదపారుపూడి శివారు స్మశాన వాటిక సమీపంలో కొంతమంది వ్యక్తులు గంజాయితో ఉన్నారని ఉదయం 11 గంటల సమయంలో సమాచారం రాగా స్థానిక ఎస్సై ప్రవీణ్ రెడ్డి తమ సిబ్బందితో కలిసి దాడి నిర్వహించారు. ఆ సమయంలో అక్కడ 15 మంది వ్యక్తులు గంజాయిని పంచుకుంటూ పట్టుబడ్డారు. వీరంతా కలిసి వేయి రూపాయల గొంతున 16,000 రూపాయలు పోగు చేసి అల్లూరి సీతారామరాజు జిల్లా సీలేరు నుండి పది కిలోల గంజాయిని 10 వేల రూపాయలు ఖర్చు చేసి ఇక్కడకు తెచ్చారు. తెచ్చిన గంజాయిని వీరంతా పంచుకుంటూ ఉండగా పోలీసులు సమాచారంతో దాడి చేసి వీరిని పట్టుకుని వీరి వద్దనుండి 8 కిలోల గంజాయిని స్వాధీనపరుచుకున్నారు. సంఘటనా స్థలంలో ఒక మోటార్ సైకిల్, ఆరు సెల్ ఫోన్లను కూడా స్వాధీన పరుచుకున్నట్లు ఎస్పీ తెలిపారు. కాగా ముద్దాయిలంతా గుడివాడ, ఏలూరు, కాకినాడ తదితర ప్రాంతాలకు చెందిన వారుగా చెప్పారు. వీరందరిపై ఎన్ డి పి ఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్టు తెలిపారు. పామర్రు సిఐ వి.శుభాకర్ కేసును దర్యాప్తు చేస్తున్నారు. కాగా ఎవరి వద్దనైనా గంజాయి ఉన్నట్లు సమాచారం ఉంటే వెంటనే తమకు తెలియపరచాలని ఎస్పి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. అరెస్ట్ చేసిన నిందితులను గుడివాడ కోర్టులో హాజరు పరచినట్లు ఎస్పీ రాజేంద్రనాథ్ తెలిపారు.



## 11న మద్యం దుకాణాల పాటలు

### బుధవారం సాయంత్రంతో ముగియనున్న దరఖాస్తుల గడువు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఈనెల 11వ తేదీన మద్యం దుకాణాలకు నిబంధనల మేరకు పటిష్టవంతంగా పాటలు నిర్వహించాలి. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మంగళవారం స్థానిక మచిలీపట్నం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఆకస్మికంగా సందర్శించి మద్యం దుకాణాలకు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ పరిశీలించారు. ఈ నెల 9వ తేదీ సాయంత్రం 5 గంటలతో దరఖాస్తులు స్వీకరణ గడువు ముగుస్తుందని, 11వ తేదీ ఉదయం 8 గంటల నుండి మద్యం దుకాణాలకు పాటల నిర్వహణ. ప్రారంభమవుతుందని, కాబట్టి ప్రతి దరఖాస్తుదారునికి పాటలు నిర్వహించే ప్రదేశం, సమయం వివరాలు వారి మొబైల్ కు ఎస్ఎంఎస్ ద్వారా తెలియజేయాల్సి ఉంటుందని కలెక్టర్ సూచించారు. మద్యం దుకాణాలకు పాటల నిర్వహణ నిబంధనల మేరకు పటిష్టవంతంగా పారదర్శకంగా నిర్వహించాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఎక్సైజ్ అధికారులకు సూచించారు. మచిలీపట్నం ఎక్సైజ్ సూపర్నెంట్ జి గంగాధర్ రావు, సహాయ ఎక్సైజ్ సూపర్నెంట్ సి భార్గవ్ తదితరులు కలెక్టర్ వెంటే ఉన్నారు

## రాష్ట్రస్థాయి తైక్వాండోలో ప్రతిభను చాటిన సుబ్బు తైక్వాండో వారియర్స్



**చల్లపల్లి, అక్టోబరు 8, మేజర్ న్యూస్ :** ఈనెల 6, 7, 8 తేదీల్లో తిరుపతి శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో జరిగిన రాష్ట్రస్థాయి తైక్వాండో స్కూల్ గేమ్స్ లో చల్లపల్లికి చెందిన సుబ్బు తైక్వాండో వారియర్స్ అకాడమీ విద్యార్థులు పాల్గొని ప్రతిభను చాటారు. అండర్ 14 బాలికల (18-20కిలోల) విభాగంలో జి. ఏక్తాప్రియ బంగారు పతకం సాధించగా, (35-38 కిలోల) విభాగంలో సిహెచ్. సాత్విక కాంస్య పతకం సాధించింది. (ప్లస్ 38 కిలోల) విభాగంలో ఎ.మనోజ్ఞ, అండర్ 14 బాలుర (ప్లస్ 41 కిలోల) విభాగంలో కాంస్య పతకం సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థులను కోచ్లు కె.సుబ్బు, ఎస్. జాహ్నవి, కృష్ణాజిల్లా తైక్వాండో కోశాధికారి పి.ఈశ్వర్లు అభినందించారు.

## బదిలీలు సర్వసాధరణం

### తహశీల్దార్ విజయప్రసాద్



**ఘంటసాల, అక్టోబర్ 8 మేజర్ న్యూస్:** ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న ప్రతి ఉద్యోగికి ప్రతి 5 సం?ల కొకసారి బదిలీ కావటం సర్వసాదరణమనీ తహశీల్దార్ బి. విజయప్రసాద్ మంగళవారం పేర్కొన్నారు. మండల కేంద్రమైన ఘంటశాల తహశీల్దార్ కార్యాలయంలో పని చేసి బదిలీ పై వెళ్ళిన డిప్యూటీ తహశీల్దార్ సి.హెచ్. చిట్టిబాబు, లంకపల్లి వి.ఆర్.ఓ కర్రా నాగరాజు, ఘంటశాల వి.ఆర్వో గిరిధరరావులకు తహశీల్దార్ బి. విజయప్రసాద్ ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందించి దుశ్శాలువాలతో ఘన సత్కారం చేశారు. తహశీల్దార్ మాట్లాడుతూ వీరు మరిన్ని ఉ న్నత పదవులు అలంకరించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. డిప్యూటీ తహశీల్దార్ కనకదుర్గా, మండల సర్వేర్లు, వి.ఆర్.ఓలు, వి.ఆర్. ఏలు తదితర సిబ్బంది పాల్గొన్నారు.



## యాబై పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తాం

**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిని యాభై పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. మంగళవారం కస్తూరిభా మెమోరియల్ ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో బుద్ధప్రసాద్ అధ్యక్షతన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. యాభై పడకల ఆసుపత్రిగా అప్గ్రేడ్ చేయాలనీ, వైద్యుల పోస్టులు భర్తీ చేయాలనీ, అవసరమైన పరికరాల ఏర్పాటు, అభివృద్ధి పనులు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతూ సమావేశంలో తీర్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కమిటీ సభ్యులు ఆసుపత్రి అభివృద్ధికి కృషిచేయాలని సూచించారు. రోగులకు మెరుగైన వైద్యసేవలందించటంలో తమవంతు పాత్ర వహించాలన్నారు. సేవాభావంతో పనిచేస్తూ ప్రజల మన్ననలు పొందాలన్నారు. పేదలకు ఉత్తమ సేవలందిస్తూ ప్రజల నుంచీ మంచి పేరు పొందుతున్న చల్లపల్లి ఆసుపత్రిలో మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు అభివృద్ధి నిధులు, సీఎస్ఆర్ నిధులు, దాతల సహకారంతో కృషిచేస్తామన్నారు. డీసీహెచ్ఎస్ డాక్టర్ శ్రావణకుమార్, ఏపీఎంఐడీసీ ఈఈ నాగార్జునరావు, ఇన్చార్జి సూప రింటెండెంట్ డాక్టర్ ఎస్ఎస్.శ్రీనివాసరావు, ఎంపీడీవో ఎవి.రమణ, ఈవో పివి. మాధవేంద్రరావు, ఎస్ఐ పిఎస్వి.సుబ్రహ్మణ్యం, కమిటీ సభ్యులు వరదా హరిగోపాల్, తోట కనకదుర్గ, సొంతల కృష్ణవేణి, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగ పరుచుకోండి



**ఘంటశాల, అక్టోబర్ 8, మేజర్ న్యూస్:** మండల పరిదిలోని కొడాలి రైతు సేవా కేంద్రంలో సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమంపై మండల వ్యవసాయ అధికారి కె. మురళీకృష్ణ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వరి బిరుపొట్ట సమయంలో ఎలుకల ఉధృతి ఎక్కువగా ఉంటుందనీ, ఈ సమయంలో ప్రభుత్వం 100 శాతం రాయతిపై 'బ్రోమోడయోలోన్' మందును ప్రతి రైతు కూడా తీసుకోవాలన్నారు. మండలంలో 13 రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంటుందనీ ప్రతి రైతులు సద్వినియోగపర్చుకొని, ఎలుకల్ నివారించుకొని అధిక దిగుబడి సాధించాలన్నారు అనంతరం తెదేపా మండల అధ్యక్షుడు తుమ్మల చౌదరి బాబు మాట్లాడుతూ ప్రతి రైతు ప్రభుత్వ పథకాలను సద్వినియోగపరుచుకొని అధిక దిగుబడులు సాధించేలా ప్రతి కృషి చేయాలన్నారు కార్యక్రమంలో ఏడిఏ శ్యామల, ఉపసర్పంచ్ తుమ్మల శంకర్ రావు, వీ ఏ ఏలు వెంకటలక్ష్మి, ఎం వి అలీ, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం పట్టివేత



**కంచికచర్ల అక్టోబర్ 8 మేజర్ న్యూస్ :** అక్ర మంగా మద్యం బాటిళ్లు అమ్ముతున్న వ్యక్తిని స్థానిక పోలీసు వారు అదుపులోకి తీసుకు న్నారు. పోలీసు వారు తెలిపిన సమాచారం మేరకు మొగులూరు గ్రామంలో యోన అనే వ్యక్తి అక్రమంగా మద్యం బాటిల్స్ అమ్ము తుండగా ఎస్సై బి రాజు పట్టుకొని అతని నుండి 15 ఆంధ్ర మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిసింది.

**కోసం ఎరుపు.....** అక్రమ మద్యం పట్టివేత కొండను తవ్వి ఎలుకను పట్టుకున్న చందాన ఉందని మండల కేంద్రం వదిలేసారే అని విమర్శలు వస్తున్నాయి.

## ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు



**నందిగామ, మేజర్ న్యూస్ :** మండలంలో నీ పలు దేవీ ఆలయాల్లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగం ఆరవరోజు మంగళవారం అంబారుపేట సత్యమ్మ అమ్మవారు గజలక్ష్మి దేవిగా అలంకరించారు. ఈవో చెల్లి హరి గోపీనాథ్, ఉత్సవ కమిటీ సభ్యులు సత్యమ్మ అమ్మ వారి నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లు పరిశీలిస్తున్నారు. పల్లగిరి గట్టు త్రిశక్తి పీఠంలో త్రిమాతలు,శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శుక శ్యామలంబ దేవి, శ్రీ మరిడి మహాలక్ష్మి దేవి ఆలయం, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి శ్రీ చక్ర మందిరం,లో జగన్మాత శ్రీ మహాలక్ష్మి దేవిగాభక్తులకు దర్శనమిచ్చింది, ఆలయాల్లో అమ్మవార్లకు విశేష పుష్పార్చనలు కుంకుమార్చనలు ఖడ్గమాల శ్రీ చక్ర నవవర్ణార్చన, చండీసహితరుద్రహోమాది క్రతువులు వేదొక్తంగా నిర్వహించారు. పట్టణంలోని రెవిన్యూ కాలన లోని అంకమ్మ గుడి లో అంకమ్మ తల్లి,కనకదుర్గ దేవి ఆలయాల్లో అమ్మవార్ల కు విశేష అర్చనలు కుంకుమ పూజలు జరిగాయి.పలుచోట్ల ఏర్పాటుచేసిన కనకదుర్గ విగ్రహాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## పట్టు వస్త్రాల సౌభాగ్య లక్షీ దేవిగా రాజ్యలక్షీ అమ్మ దర్శనం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** పట్టు వస్త్రాల సౌభాగ్య లక్షీ దేవిగా రాజ్య లక్షీ అమ్మ వారు దర్శనం ఇచ్చారు. దేవి శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా గీతా మందిరంలోని రాజ్య లక్షీ అమ్మ వారు పట్టు వస్త్రల తో సౌభాగ్య లక్షీ దేవి గా మంగళవారం భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా ఉదయం అమ్మ వారికి పంచామృతలతో ఆభిషేకాలు నిర్వహించగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అర్చకస్వాములు ధివి నరసింహ మూర్తి,బాలకృష్ణమాచార్యులు, ఆదిత్య ల అధ్వర్యంలో భక్తులతో సహస్ర నమఃర్చనాలతో కుంకుమ పుజలు సువర్ణ పుష్పాలతో విశేష అర్చనులు నిర్వహించారు. ఈ సందర్భంగా సామూహిక శ్రీ లలిత సహస్ర నమ: సోత్ర పారాయణం. శ్రీ లక్షీ సహస్ర నమ: సోత్ర పారాయణాలు భక్తులు పటనం చేయగా అర్చక స్వాములు తీర్ధ ప్రసోదాలను వితరణ చేశారు. భక్తులకు కావాల్సిన ఏర్పాట్ల ను ఆలయ ధర్మ కర్త యర్రంశెట్టి శ్రీహరి బాబు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలి







**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్**

**జిల్లాలో వారోత్సవాలను నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నాం...**

**కలెక్టర్ డా. జి సృజన**

**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** పల్లె పండుగ- పంచాయతీ వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ అన్నారు. మంగళవారం ఉదయం అమరావతి సచివాలయం నుండి రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్లతో ఈ నెల 14 నుండి 20 వరకు జిల్లాలలో నిర్వహించే పల్లె పండుగ- పంచాయతీ వారోత్సవాల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ డా. జి సృజన, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ సునీత ఆర్ అండ్ బి ఎస్ఈ......సంబందిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ పల్లె పండుగ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, గ్రామ సర్పంచులు, ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేయాలన్నారు. గత ఆగస్టు 23న రాష్ట్రవ్యాప్తంగా 13,325 పంచాయతీల్లో ఒకే రోజు గ్రామ సభలు నిర్వహించి తీర్మానాలు చేయించిన పనులకు కలెక్టర్లే పరిపాలన అనుమతులు ఇవ్వడం జరిగిందని, అన్ని పనులు 14 నుంచి వారం రోజుల వ్యవధిలో శంకుస్థాపనలు నిర్వహించి, సంక్రాంతి లోగా పనులు పూర్తి చేయించాలని కలెక్టర్లను ఆదేశించారు.

రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి హామీ పథకం మెటీరియల్ కాంపోనెంట్ నిధులు రూ.2,500 కోట్లతో దాదాపు 20వేల పనులకు శంకుస్థాపనలు జరగనున్నాయని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.

**జిల్లాలో 90 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు, బిటి రోడ్లు, గోకులాల నిర్మాణ పనులు**

**జిల్లా కలెక్టర్ జి సృజన**

జిల్లాలో పల్లె పండగ- పంచాయతీ వారోత్సవాలను నిర్వహించేందుకు పూర్తి సంసిద్ధంగా ఉన్నామని అన్నారు. జిల్లాలో భూమి పూజ నిర్వహించవలసిన అన్ని పనులను గుర్తించామని తెలిపారు. కార్యక్రమానికి సంబంధించి ప్రజాప్రతినిధులకు సమాచారం అందించి షెడ్యూల్ తయారు చేయడం జరిగిందని తెలిపారు. పంచాయతీలకు సంబందించిన సమాచార బోర్డులను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రతి పంచాయతీలో సి.సి. రోడ్లు, బి.టి రోడ్లు గుర్తించిన పనులకు ఒక్కొక్క మండలానికి 5 కోట్లు చొప్పున 16 మండలాలకు రూ80 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, వీటితోపాటు ఒక్కొక్క మండలానికి 25 చొప్పున 16 మండలాలలో మొత్తం 400 గోకుల నిర్మాణానికి 10 కోట్ల కోట్లతో శంకుస్థాపన నిర్వహించి సంక్రాంతి లోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ ఉప ముఖ్యమంత్రికి తెలిపారు.. ప్రతి పంచాయతీ కవర్ అయ్యే విధంగా అనిమల్ షెల్టర్స్( గోకులాలు) మంజూరు చేయడం జరిగిందన్నారు. నిర్మాణాలకు అవసరమైన ఇసుక, సిమెంట్ అందుబాటులో ఉందని తెలిపారు.



## ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి కృషి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ ఈ సమావేశం విచ్చేసిన ఎమ్మెల్యే వైద్యులు, సిబ్బంది, రోగులతో మాట్లాడి ఆసుపత్రి అవసరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో గైనకాలజిస్ట్, ఎంఎస్ సర్జన్ పోస్టులు భర్తీ చేస్తామన్నారు. ఆసుపత్రిలో ప్రసవాలు, ఓపీ సంఖ్య పెరగాలని సూచించారు. ఆక్సీజన్ ప్లాంట్ వినియోగంలోకి తేవాలన్నారు. చిన్న చిన్న కొట్లాట కేసులు కూడా ఎక్స్ రే తీయకుండా మచిలీపట్నం రిఫర్ చేస్తున్నారని కమిటీ సభ్యులు కొల్లూరి వెంకటేశ్వరరావు సమస్య ప్రస్తావించగా, ఇలాంటి సమస్య పునరావృతం కాకుండా చూడాలని ఎమ్మెల్యే వైద్యులకు సూచించారు. ఆసుపత్రి అభివృద్ధి, సౌకర్యాల కల్పన, రోగులకు, సిబ్బందికి సౌకర్యాల కల్పనకు తగిన ఎజెండాపై సమావేశంలో చర్చించి ఆమోదించారు. ఈ సమావేశంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ శ్రావణ్ కుమార్, ఏపీఎంఐడీసీ ఈఈ కే నాగార్జునరావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జయకుమార్, ఎంపీడీఓ మరియాదేవి, పంచాయతీ ఇంచార్జి ఈఓ అనిత, ఆసుపత్రి కమిటీ సభ్యులు కొల్లూరి వెంకటేశ్వరరావు, తుంగల వెంకట గిరి, బచ్చు కృష్ణకుమారి, విశ్రాంత, ఏపీఎంఐడీసీ ఏఈలు రాహుల్, రాజేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పెదకళ్ళేపల్లి హైస్కూల్‌కు కంప్యూటర్ బహుకరణ




**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మోపిదేవి మండలం పెదకళ్ళేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు కంప్యూటర్ను బహుకరించిన దాతలు అభినందనీయులని ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రేమతో పెదకళ్ళేపల్లి స్వచ్ఛంద సంస్థ వారి సౌజన్యంతో గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ కి రూ.40 వేల విలువగల కంప్యూటరును దాతలు గోళ్ళ చలపతిరావు, అక్కాపంతుల రవితేజ ఎమ్మెల్యే మండలి చేతుల మీదుగా పాఠశాలకు చెందిన కైలా ఉమామహేశ్వర మాస్టారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో యువనాయకులు, గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్, ప్రేమతో పెదకళేపల్లి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బండారు మధు బాబు,హైస్కూల్ స్టాప్ వెంకటేశ్వరావు, పాములు,సాంబశివరావు, విద్యా కమిటీ చైర్మన్ చూడే శీను, సంస్థ సభ్యులు అర్జా చలపతిరావు, కేతరాజు అమ్మరావు, మారుబోయిన రామాంజనేయులు, చిరణం దుర్గ, అరజా ఆశాదేవి, బాదర్ల లోలాక్షుడు, కేతరాజు శ్రీనివాసరావు, గ్రామస్తులు, పెద్దలు పాల్గొన్నారు.

## విద్యా కుటుంబం సేవలు ఆదర్శనీయం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ విద్యా కుటుంబం సేవలు ఆదర్శనీయమని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. మంగళవారం సాయంత్రం అవనిగడ్డలో ఇటీవల రూ.29,78,185లతో 2,600 వరద బాధిత కుటుంబాలకు వంట పాత్రలు, కుక్కర్ల పంపిణీ విజయవంతం చేసిన సందర్భంగా ఎంఈఓలు, యూనియన్ నాయకులను ఎమ్మెల్యే తమ కార్యాలయంలో అభినందించి ప్రశంసాపత్రాలు బహుకరించారు. విద్యా కుటుంబం సహాయ కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు. నియోజకవర్గంలో మరో 300 వరద బాధిత కుటుంబాలకు కూడా వంట పాత్రలు, కుక్కర్లు అందచేయాలని, వరద ముంపునకు గురైన ఆరు ప్రభుత్వ పాఠశాలలకు రూ.ఐదు వేల చొప్పున సహాయం అందించాలని ఈ సందర్భంగా నిర్ణయం తీసుకున్నారు. ఈ సేవా కార్యక్రమంలో భాగస్వాములైన ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల ఉపాధ్యాయులు, యూనియన్ నాయకులకు అందించేందుకు ప్రశంసాపత్రాలను వారికి అందచేశారు. కార్యక్రమంలో ఎంఈఓలు టీవీఎం రాందాస్, జీ.ఎన్.బీ గోపాల్, వీ.శ్రీనివాసరావు, అన్నపరెడ్డి పిచ్చియ్య, ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వీ.సాంబశివరావు, యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బీ.కనకారావు, పీ.ఆర్.టీ.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కే.రాజారవివర్మ, డీ.పీ.ఆర్.టీ.యూ జిల్లా కార్యదర్శి బచ్చు రాఘవ శ్రీనివాసరావు, ఏపీటీఎఫ్ నాయకులు సీహెచ్.నాగప్రసాద్, యూటీఎఫ్ నాయకులు నారంశెట్టి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటిని గెలిపించాలి

**పామర్రు అక్టోబర్ 8 మేజర్ న్యూస్ :** గుడివాడ నియోజకవర్గ ఎన్డీఏ కూటమి పార్టీల శ్రేణులతో ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో కౌరవుల కంటే రాష్ట్రంలో ఎక్కువ అరాచకాలు చేశారు. ఇప్పటికీ వారి దుర్మార్గాలు ఆగలేదు. వైకాపా నాయకులు నరరూప రాక్షసులతో సమానమని ఆయన విమర్శించారు. 2025 మార్చ్ లో జరిగే ఉమ్మడి కృష్ణా,గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గెలిపించాల్సిందిగా ఆయన కోరారు. కూటమి అభ్యర్థిగా సమాజంలో జీవించే అన్ని వర్గాలకు న్యాయం జరగాలన్నదే తన లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం వైకాపా వారికి బుద్ధి వచ్చేలా పట్టభద్రులు తనకు మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేసారు ఈ సందర్భంగా కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ అశోక్ బాబును ఎమ్మెల్యే వెనిగండ్లరాము, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, కూటమి పార్టీల నేతలు సత్కరించారు. ఈ సమావేశంలో పిన్నమనేని వెంకటేశ్వరరావు, రావి వెంకటేశ్వరరావుచ బూరగడ్డ శ్రీకాంత్, గుడివాడ నియోజకవర్గ పరిధిలోని టిడిపి, జనసేన, బిజెపి పార్టీల నాయకులు నేతలు పాల్గొన్నారు.

# జాబ్ మేళాకు విశేష స్పందన




**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అధిక సంఖ్యలో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ కల్పన ధ్యేయంగా నిర్వహిస్తున్న జాబ్ మేళాకు విశేష స్పందన లభించిందని నేషనల్ కెరీర్ సర్వీస్ యంగ్ ప్రొఫెషనల్ ఎస్ జయరాజు అన్నారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, డి ఆర్ డి ఏ, అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన జాబ్ మేళాకు నిరుద్యోగ యువత అధ్యక్షులు పాల్గొన్నారు. టెక్నో టాస్క్ బిజినెస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, నవత రోడ్ ట్రాన్స్పోర్ట్,ప్రగతి మహిళా అకాడమీ ప్రతినిధులు హాజరై నిర్వహించిన ఇంటర్వ్యూలకు 57 మంది నిరుద్యోగులు హాజరుకాగా వారిలో 35 మంది ఎంపిక అయినట్లు నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పన అధికారి డి విక్టర్ బాబు జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి డాక్టర్ నరేష్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ డి ఉమారాణి, కళాశాల స్కిల్ హబ్ ఇన్చార్జి ముత్యాల వెంకటేశ్వరరావు ఎకనామిక్స్ హెచ్ ఓ డి వీర కుమారి తదితరులు పాల్గొన్నారు

# రహదారి నిర్మాణం వల్ల ఎవరికి ఇబ్బంది లేకుండా చూడాలి




## జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో నూతనంగా నిర్మించనున్న 4 వరుసల తూర్పు బైపాస్ రహదారి వలన ఎవరికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశించారు. మంగళవారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో భారత జాతీయ రహదారుల అధికార సంస్థ (ఎన్ హెచ్ ఎ ఐ)ప్రాజెక్టు డైరెక్టర్ ఆధ్వర్యంలో చైతన్య ప్రాజెక్ట్ కన్సల్టెంట్ మురళి నూతనంగా నిర్మించనున్న తూర్పు బైపాస్ రహదారి సమగ్ర ప్రాజెక్టు నివేదికను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వాటాదారులకు వివరించారు.తొలుత ఎన్ హెచ్ ఎ ఐ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ విజయవాడ నగరంలో రాకపోకల రద్దీ రానురాను పెరుగుతున్న దృష్ట్యా ఆ పరిస్థితులను నివారించడానికి కొత్తగా 4 వరుసల తూర్పు బైపాస్ గ్రీన్ ఫీల్డ్ రహదారి నిర్మాణానికి రూపకల్పన జరిగిందన్నారు. కృష్ణాజిల్లా లోని ఎన్ హెచ్ 16 ఉంగుటూరు మండలం పొట్టిపాడు నుండి ప్రారంభమై గుంటూరు జిల్లా చిన్న కాకాని లోని ఖాజా గ్రామం వరకు 44 కిలోమీటర్ల రహదారి నిర్మించాల్సి ఉంటుందన్నారు. ఇందులో కృష్ణా జిల్లాలో 26 కిలోమీటర్లు ఉండగా గుంటూరు జిల్లాలో 18 కిలోమీటర్ల రహదారి ఉంటుందన్నారు. ఈ రహదారి నిర్మాణానికి 2024-25 వార్షిక ప్రణాళికలో 2,716 కోట్ల రూపాయలను హైవే పనుల కింద కేటాయించడం జరిగిందన్నారు. వచ్చే సంవత్సరం మార్చిలోగా భూసేకరణ పూర్తి చేసుకుని టెండర్లు పనులు పూర్తిచేసుకుని రహదారి నిర్మాణం పనులు ప్రారంభించాల్సి ఉంటుందన్నారు. కన్సల్టెంట్ మురళి మాట్లాడుతూ బైపాస్ రహదారి నిర్మాణానికి మూడు ప్రతిపాదనలు సిద్ధం చేశామని అందులో రెండవ ప్రతిపాదన అన్ని విధాల అనుకూలంగా ఉందన్నారు. ఆ ప్రతిపాదన ప్రకారం రహదారి నిర్మాణం వలన విమానాశ్రయానికి ఎలాంటి ఇబ్బంది ఉండదని, మచిలీపట్నం ఓడరేవుకు దగ్గరగా అనుసంధానమై ఉంటుందని, అలైన్మెంట్ దారిలో వచ్చే భూములు తక్కువ ధరకే భూసేకరణకు లభిస్తాయని, 8 పెద్ద వంతెనలు నిర్మించాల్సి ఉంటుందని, అందులో కృష్ణా నది దాటేందుకు 3.35 కిలోమీటర్ల పెద్ద్ వంతెన నిర్మించాల్సి ఉంటుందన్నారు. ఈ రహదారి మార్గంలో అటవీ భూములు గానీ, సెల్ టవర్లు గాని,స్మశానవాటికలు గాని, మసీదులు గాని, కుంటలు గానీ లేవని కేవలం వంట పొలాలు మాత్రమే వస్తాయన్నారు. రహదారి నిర్మాణానికి 291 ఎకరాలు భూసేకరణ కింద తీసుకోవలసి ఉంటుందన్నారు. ఈ రహదారి ఉంగుటూరు మండలం పొట్టిపాడు గ్రామం నుండి మొదలై, గన్నవరం, కంకిపాడు, పెనమలూరు మండలంలోని గోసాల, వణుకూరు గ్రామాల మీదుగా గుంటూరు జిల్లాలోని దుగ్గిరాల మండలంలో ప్రవేశించి మంగళగిరి మండలంలోని చిన్నకాకానీ వద్ద విజయవాడ పశ్చిమ బైపాస్ లో కలుసుకుంటుందన్నారు. అందరికీ ఆమోదయోగ్యమైతే ఈ రహదారి ప్రతిపాదనలను న్యూఢిల్లీలోని రహదారులు రవాణా జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖకు ఆమోదం కోసం పంపడం జరుగుతుందన్నారు.

ఈ రహదారి నిర్మాణానికి తాత్కాలిక అంచనాల ప్రకారం భూసేకరణ ఇతరత్రా కలుపుకొని 4596.29 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని కన్సల్టెంట్ వివరించారు.ఈ సమావేశంలో పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్, సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, గుడివాడ ఉయ్యూరు ఆర్డిఓలు బాలసుబ్రమణ్యం, డి సంపత్ హేళ షారూన్, ఆర్ అండ్ బి ఈఈ లోకేష్, జిల్లా ఉద్యాన అధికారి జ్యోతి, సర్వే భూ రికార్డుల ఏడి జోషిలా,సిపిడిసిఎల్ ఎస్.ఈ. సత్యానందం తదితర ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ధనలక్ష్మీ దేవిగా దర్శనం ఇచ్చిన అమ్మవార్లు







**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** దివిసీమా లోని అమ్మవార్లు ధనలక్ష్మీ దేవిగా దర్శనం ఇచ్చారు దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 6 వ రోజు అయిన మంగళవారం రాజరాజ్యేశ్వరి సహిత రాజశేఖరస్వామి వారి దేవాలయంలోని అమ్మవారిని ఆలయ ప్రధాన అర్చకులు ఘంటశాల సంతోష్ పవన్ కుమార్ శర్మ అమ్మవారిని ధనలక్ష్మీ దేవి గా అలంకరించి ప్రత్యేక పూజలు అర్చనలు అనంతరం ఉదయం సాయంత్రం కుంకుమర్చనలు నిర్వహించగా భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకుని సాముహికంగా లలిత సమస్ర నామ: సోత్ర పారాయణం చేశారు. గ్రామ దేవతగా విరాజిల్లుతున్న లంకమ్మ అమ్మవారిని దసరా ఉత్సవాల్లో భాగంగా ఆలయ ఆసాదులు ధనలక్ష్మీ దేవి గా అలంకరించి పూజలు నిర్వహించారు. 5 వ వార్డులోని కంచి కామక్షి అమ్మవారిని. 3వ వార్డులోని రామలయంలో ఏర్పాటు చేసిన అమ్మవారిని. మండల పరిదిలోని వేకనూరులో గల మాధివాడ వారి అంకాలమ్మ అమ్మవా రిని. ఉభయ ముక్తేశ్వర స్వామి వారి ఆలయాంలో పార్వతి అమ్మవారిని. మోదుముడి గ్రామంలో ఆది శేషుని దేవ స్థానం వద్ద ఏర్పాటుచేసిన అమ్మవారిని ధనలక్ష్మీ దేవి గా అలంకరించి పూజలు అర్చనలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలు అందచేశారు. రాజశేఖరస్వామి వారి దేవస్ధానం లంకమ్మ అమ్మ వారి ఆలయాలలోని భక్తులకు కావల్సిన ఏర్పాట్లును ఆలయాల కార్యనిర్వహణ అధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు పర్యవేక్షిం చగా మిగిలిన అలయాలలో ఉత్సవ కమిటి నిర్వహకులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



### మూల నక్షత్రం రోజు

## మరింత సౌకర్యాలను కల్పించండి



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మంగళవారం ఉదయం శాఖధిపతులతో, దసరా నవరాత్రుల ఏర్పాట్లలో ఫీల్డ్ వర్క్‌లో ఉన్న అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. అందులో భాగంగా మూల నక్షత్రం రోజు అమ్మవారి దర్శనానికి భక్తులు ఎక్కువగా వచ్చే అవకాశాలు ఉన్నాయి కాబట్టి, ఏర్పాట్లను మరింత పెంచి, భక్తులకు ఎటువంటి ఇబ్బంది, లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇప్పుడు వరకు చేస్తున్న ఏర్పాటులలో ఎటువంటి లోపం లేకుండా చూసినందుకు సిబ్బందిని ప్రశంసిస్తూ, మూల నక్షత్రం రోజు కూడా ఏర్పాట్లలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా భక్తుల వద్దకు వెళ్లి సిబ్బంది చూసుకొని, అధికారులను ఆదేశించారు. భక్తులు అధిక శాతం లో వచ్చే అవకాశం ఉన్నందున భక్తుల వద్దకు తామే ఒకటికి రెండుసార్లు వెళ్లి క్యూ లైన్ లో ఉన్న భక్తులకు తాగునీరు అందించడంలో ఎటువంటి చాప్యం వహించరాదని అన్నారు.

## భూషణగుళ్ళలో ఎమ్మెల్యే కుమార్ రాజా పూజలు



**పామర్రు అక్టోబర్ 8 మేజర్ న్యూస్ :** పామర్రు నియోజకవర్గ పరిధిలోని పెదపారుపూడి మండలం భూషణగుళ్ళ గ్రామంలో దేవి నవరాత్రుల సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక అమ్మవారి విగ్రహం వద్ద స్థానిక శాసన సభ్యుడు వర్ల కుమార్ రాజా ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులతో కలిసి ఆయన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజా పాల్గొని భక్తులకు వడ్డన చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## ధనలక్ష్మిగా దర్శనమిచ్చిన అమ్మవారు



**పామర్రు అక్టోబర్ 8 మేజర్ న్యూస్ :** దేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా పామర్రు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అమ్మవారికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారు మంగళవారం ధనలక్ష్మి అలంకారం లో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు బొగ్గరపు జాలయ్య, ప్రధాన కార్యదర్శి మానేపల్లి రఘురాంబాబుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు.

18వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999